బాలమిత్ర , జూలై – 1979, పుట : 13, జి. రామలక్ష్మి - హైదరాబాదు

## వింత కోరిక

పూర్వం విజయసింహుడు అనే రాజుకి తన సామంతులలో ఒకరిపై కోపం వచ్చి, అతణ్ని కారాగారంలో బంధించాడు. ఆ సామంతుడు కారాగృహం నుంచి విడుదల కావాలంటే, రాజు ఒక ''వింత కోరిక'' కోరాడు. ఆ వింత కోరికను తీర్చగలిగితే ఆ సామంతుణ్ణి కారాగృహం నుంచి విడుదలచేస్తానన్నాడు రాజు. ఆ ''వింత కోరిక'' ఏమిటటంటే, రాజుకి అతడు ఒక గుర్రాన్ని సంపాదించి యివ్వాలి; ఆ గుర్రం తెల్లగానూ ఉండకూడదు, గోధుమరంగుదీ కాకూడదు, లేత ఎరుపురంగుదీ కాకూడదు, లేక అన్ని రంగులూ కలిసినదీ కారాదు. మొత్తం మీద లోకంలో ఎన్ని రంగుల గుర్రాలు ఆ రంగుల్లో ఉండని ఒక గుర్రం తెచ్చివ్వాలి. సామంతుడు రాజుకోరికకి తగిన ఉపాయం ఆలోచించుకున్నాడు. రాజు షరుతుడు సామంతుడు, ''అలాగే మహారాజా! మీ కోరిక తప్పక తీరుస్తాను; అతి తక్కువ కాలంలోనే తీర్చగలను'' అని వాగ్దానం చేసాడు. అతని వాగ్దానం విని రాజు సామంతుని కారాగృహం నుంచి విడుదల చేసాడు ఆనందంగా!

విడుదల అయిన వెంటనే సామంతుడు నిండుసభలో రాజుతో ''ప్రభూ! మీరు కోరిన వింత గుర్రాన్ని సిద్ధంచేసి, కళ్ళెంకట్టి మరీ ఉంచుతాను. దాన్ని తోలుకుని రావటానికి ఒక మనిషిని పంపండి! కానీ ఆ మనిషిని ఆది, సోమ, మంగళ, బుధ, గురు,

శుక్ర, శని వారాలు కాకుండా చూసి మరీ పంపండి!'' అన్నాడు.

అది విని, రాజు నిర్ఘాంతపోయి, సిగ్గుతో తలదించుకున్నాడు.